## క్లుప్తంగా

### మందస జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా తేజేశ్వరరావు



కొత్త ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావును అభినందిస్తున్న దృశ్యం

మందస: మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా బి.తేజేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. పార్వతీపురం-మన్యం జిల్లా పాలకొండ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ సీటీ జేఎల్‌గా పని చేస్తున్న ఈయన పదోన్నతుల్లో భాగంగా మందసకు వచ్చారు. రెండున్నరేళ్లుగా పూర్తి అదనపు బాధ్యతలతో ప్రిన్సిపల్‌గా పని చేసిన జువాలజీ అధ్యాపకుడు చింతాడ శరత్‌బాబు, అధ్యాపకులు, సిబ్బంది నూతన ప్రిన్సిపల్‌కు స్వాగతం పలికి, అభినందించారు.

### విద్యార్థులకు అట్టలు పంపిణీ



అట్టలు, పెన్నులు అందజేసిన సర్పంచ్ ప్రభావతి

కంచిలి: మండలంలోని జాడుపూడి కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులకు సోంపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి శనివారం అట్టలు, పెన్నులు, పెన్సిల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం, కాస్మొటిక్స్ వస్తువులు అందజేస్తున్న ప్రతినిధులు

టెక్కలి: తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహారం, కాస్మొటిక్స్ పంపిణీ చేశారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో పౌష్టికాహారం అందజేసినట్లు బిగ్ హెల్ప్ సంస్థ ప్రతినిధులు ఆర్.రమేష్‌కుమార్, కృష్ణారావు వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారావు, విద్యావతి, లత , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### టెక్కలిలో సిద్ధం సభ వాయిదా



మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ఆదివారం టెక్కలిలో నిర్వహించాల్సిన సిద్ధం సభను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన 'సాక్షి' తో మాట్లాడుతూ త్వరలో తేదీ ఖరారు చేస్తామని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించాలని కోరారు.

### పలాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నరసింహమూర్తి



కుప్పిల నరసింహమూర్తి

కాశీబుగ్గ : పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా కుప్పిలి నరసింహమూర్తిని నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఎఫ్ఏసీ (ఫుల్ అడిషన్ చార్జ్) ప్రిన్సిపాల్‌గా పనిచేసిన బాడ వెంకటమోహనరావు పూర్వస్థానం గణిత అధ్యాపకునిగా విధుల్లో చేరారు. ఎచ్చెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడు కుప్పిలి నరసింహమూర్తికి ప్రిన్సిపల్‌గా ఉద్యోగోన్నతి కల్పించి ఇక్కడ నియమించారు. నూతన ప్రిన్సిపల్‌కు శనివారం అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు.

### జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



శ్రీకృష్ణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న పిరియా విజయ

కవిటి: కవిటి సాక్షి రిపోర్టర్ శ్రీహరి కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శనివారం పరామర్శించారు. శ్రీహరి సోదరుడు పూడి శ్రీకృష్ణ (46) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈయన వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. మృతి విషయం తెలుసుకున్న చైర్‌పర్సన్ ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు.

# మరోసారి ప్రజా ప్రభుత్వమే

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- ఇచ్ఛాపురంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ సాయిరాజ్

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో ప్రజల కోసం అహర్నిశలు పాటుపడిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా గుర్తింపు సొంతం చేసుకుందని, రానున్న ఎన్నికల్లో మళ్లీ అదే ప్రభుత్వం స్థాపనకు కృషి చేస్తున్నామని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలోని స్వేచ్ఛావతినగర్‌లో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ముందుగా గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయం నుంచి రానున్న ఎన్నికలకు శంఖారావం పూరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యాలయం నుంచే మున్సిపాలిటీ, మండలానికి సంబంధించిన ఎన్నికల కార్యాచరణ రూపొందించి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రతిఒక్కరితోనూ కాంటాక్ట్ ఉండేలా కాల్‌సెంటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు వైఎస్సార్ సీపీ అధికారంలో ఉంటూ ప్రజలకు చేసిన మంచిని వివరిస్తూ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అధికారంలోనికి వచ్చిన ఈ ఐదేళ్లలో సుమారు రూ.2600 కోట్లతో ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేపట్టారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పట్టణ, మండలాల అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, పి.రాజేశఖర్, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ చిట్టిబాబు, మున్సిపల్, మండలాల కన్వీనర్లు సాలిన ఢిల్లీ, పురుషోత్తం, కౌన్సిలర్లు ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, బి.జగన్, పి.తేజ, నీలాపు లక్ష్మి,ముఖ్యనేతలు, కారంగి మోహన్‌రావు, పిలక సంతు, కడియాల ప్రకాష్, పిలక విజయ్, కాళ్ల సత్యం, గాంధీ, తేజ, దక్కత లోకనాథం, చాట్ల లోహిదాస్, బదకల మోహన్‌దాస్, కిరణ్‌బెహర, మదన్, దేవా తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మంత్రి సీదిరి అప్పలరాజు



ఇళ్ల స్థలాల పట్టాలు అందజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

మందస: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండల కేంద్రమైన మందసలో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు శనివారం ఉదయం అందజేశారు. అనంతరం బస్టాండ్‌లో ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. సొంతింటి కలను నెరవేర్చిందన్నారు. రాజుల కాలంలో ఉన్నటువంటి బస్టాండ్ కాలక్రమేణా మరుగునపడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని, ప్రత్యేక కృషితో విశ్రాంతి భవనం నిర్మించామని చెప్పారు. సమస్యలతో ఉన్న మందస పంచాయతీని సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో నడిపించామని తెలిపారు. సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, నాయకులు గిన్ని తిరుపతిరెడ్డి, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, శానాపతి కిషోర్‌కుమార్, జినగ భైరాగి, మట్ట ఆనందరావు, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, దువ్వు జగదీష్, తలగాన హరికృష్ణ, కొర్నాన మల్లేశ్వరరావు, బంగారు చిన్న, అల్లాడ తాతయ్య, వీరగున్నమ్మపురం, బుడారిసింగి సర్పంచ్‌లు కర్రి గోపాల్‌కృష్ణ, సురేష్‌కుమార్‌పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి సీఎం జగన్



సరియాబొడ్డపాడులో పథకాలను వివరిస్తున్న నాయకులు

కోటబొమ్మాళి: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌లను గెలిపించాలని కోటబొమ్మాళి మండల కన్వీనర్ నూక సత్తిరాజు, పలువురు నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం సరియాబొడ్డపాడు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు, స్థానిక సర్పంచ్ సనపల కృష్ణమూర్తి, ఎంపీటీసీలు బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు కవిటి రామరాజు, సుంకరి జనార్దన, దుక్క రామకృష్ణ, కోత చిన్నారావు, గూట్ల లక్ష్మణరావు, ఎస్.వి.రమణ, రాంపాత్రుని శివారెడ్డి, మెట్ట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: నాపై నమ్మకంతో పలాస నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా రెండోసారి అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సాయికాలనీలో మరడ భాస్కరరెడ్డి స్వగృహం వద్ద ముఖ్య నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, వైస్ ఎంపీపీ కొయ్య శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానిల శ్రీనివాసరావు, నాయకులు బోర భగవతి, సీదిరి త్రినాథ్, కొర్రాయి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు అందుబాటులో ఉండాలి



కార్యకర్తలతో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

ఇచ్ఛాపురం: ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సూచించారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ కార్యకర్తలు, పార్టీ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, జేసీఎస్ ఇన్‌చార్జిలు, బూత్‌మేనేజర్లు, గృహసారథులు, పార్టీశ్రేణులు, కార్యకర్తలు ముఖ్యనాయకులకు జెడ్పీ చైర్‌పర్సన్, పార్టీ అభ్యర్థి పిరియా విజయ ఆధ్వర్యంలో దిశా నిర్దేశం చేశారు.

# వంశధార జలాలను సాగునీటిగా అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రధాన శివాజీ

సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గానికి వంశధార జలాలను సాగునీటిగా అందజేయాలని నియోజకవర్గ వంశధార జల సాధన కమిటీ సభ్యులు కోరారు. సోంపేట రోటరీ క్లబ్‌లో స్థానిక రైతులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు డాక్టర్ ప్రధాన శివాజీ మాట్లాడుతూ జిల్లాలోని ఇచ్ఛాపురం తప్ప అన్ని నియోజక వర్గాలకు వంశధార జలాలు సాగునీరుగా అందుతున్నాయన్నారు. సీఎం జగన్ చొరవతీసుకుని శుద్ధమైన ఉపరితల జలాలను వంశధార నుంచి ఇచ్ఛాపురం వరకు అందజేసి ఉద్దానం ప్రాంత ప్రజలను ఆదుకున్నారని, అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. సాగునీరు కూడా అందించేలా ఎన్నికల్లో హామీ ఇచ్చి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. బాహుదా, వంశధార నదులను అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నారు. కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు ఇప్పిలి కృష్ణారావు, చమల్ల ప్రసాదరావు, డి.దాలిబందు, మర్ల జేజేరావు, గునిశెట్టి కృష్ణారావు, బెందాళం వెంకటేశ్వరరావు, బెందాళం అశోక్, దున్న శ్రీనివాస్, జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 26 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



చెక్కులు అందజేస్తున్న పిరియా సాయిరాజ్

కవిటి: ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిధిలోని 26 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ లబ్ధిదారులకు శనివారం అందజేశారు. బల్లిపుట్టుగలోని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడియాల ప్రకాష్, బెందాళం శ్రీరాంప్రసాద్,ఎస్‌పి నారాయణ స్వామి,పూడి వరప్రసాద్ పాల్గొన్నారు.

# అమరజీవి ఆదర్శప్రాయుడు



టెక్కలి: గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పాఠకులు

టెక్కలి: ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని టెక్కలి శాఖా గ్రంథాలయాధికారి బి.రూపావతి అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు.

ఇచ్ఛాపురం రూరల్: పొట్టి శ్రీరాములు త్యాగనిరతి స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి సుహాశ్‌చంద్ అన్నారు. ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### వలంటీర్లకు సత్కారం



వలంటీర్లను సత్కరిస్తున్న జగన్నాయకులు

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలోని రత్తకన్న సచివాలయం పరిధిలో వలంటీర్లకు వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, వైఎస్సార్‌సీపీ నేతలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిలక్ ఎంపీ అభ్యర్థిత్వంపై హర్షాతిరేకాలు



తిలక్‌కు మిఠాయిలు తినిపిస్తున్న నాయకులు

నందిగాం: వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ప్రకటించడం పట్ల నందిగాం మండలంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. నందిగాంలోని పార్టీ కార్యాలయం వద్ద అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో పలువురు నాయకులు తిలక్‌ను కలిసి మిఠాయిలు తినిపించారు.

# ప్రగతి పథంలో పల్లెలు

వైఎస్సార్ సీపీ హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని వక్తలు పేర్కొన్నారు. శనివారం ఉదయం పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కవిటి: వరకలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తురామారావు



మందస: వీరుగున్నమ్మపురంలో డాక్టర్ వైఎస్సార్ సుజలధార పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ



సోంపేట: సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ నిమ్మన దాస్



కంచిలి: మఠంసరియాపల్లి పంచాయతీలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి



ఇచ్ఛాపురం: ట్రాక్టర్ ఇంజిన్లను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



ఇచ్ఛాపురం: 1వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

# బ్యానర్లు, హోర్డింగ్‌లు తొలగించాలి



అధికారులకు సూచనలిస్తున్న పలాస ఆర్డీఓ భరత్ నాయక్

కాశీబుగ్గ: రాజకీయ పార్టీలు, నాయకులకు చెందిన బ్యానర్లు, హోర్డింగ్‌లను వెంటనే తొలగించాలని పలాస ఆర్డీవో భరత్‌నాయక్ ఆదేశించారు. శనివారం పలాస తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద 24 గంటల్లో, పబ్లిక్ సెక్టార్‌లో 48 గంటల్లో, ప్రైవేటు సెక్టార్లలో 72 గంటల్లోపు తొలగించాలన్నారు. నిబంధనలు పాటించకపోతే వాటి విలువ లెక్కకట్టి అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల కింద చేరుస్తామన్నారు. పలాస పరిధిలో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 6302384049 నంబర్‌ను సైతం అందుబాటులో ఉంచామన్నారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న వైద్య సిబ్బంది

నందిగాం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు హెల్త్ అసిస్టెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయడంతో వారంతా శనివారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నిజం చేసిన సీఎంకు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, డాక్టర్ అనిత, సీహెచ్ఓ ధాతారాం, నాయకులు అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి, రేగల కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌కు స్పందన



సోంపేట: కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు



మాట్లాడుతున్న ప్రసన్నలత

సోంపేట: సోంపేట కోర్టుల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 51 కేసులు పరిష్కారమైనట్లు సీనియర్ సివిల్ న్యాయమూర్తి జె.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.పరేష్ కుమార్, న్యాయవాదులు కళ్యాణి, కె.వి.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 255 కేసులు పరిష్కారమైనట్లు జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత తెలిపారు. కార్యక్రమంలో ఏజీపీ సంపతిరావు తిరుపతి, బార్ ప్రెసిడెంట్ డి.నర్సింహమూర్తి, ఏపీపీ డి.హరిప్రియ పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా...

### నిర్భయంగా ఓటు వేయండి



కంచిలి: ఓటు హక్కును ప్రలోభాలతో దుర్వినియోగపర్చవద్దని ఎంపీడీఓ నీరజ అన్నారు. కంచిలిలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా ర్యాలీ, మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం పి.ఉమారాణి, సిబ్బంది, వీఓఏలు, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి బాలికల హైస్కూల్ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, డ్రాయింగ్ టీచర్ కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరాయంగా తాగునీటి సరఫరా

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కౌన్సిల్ బాడీ ఏర్పడి మూడేళ్లవుతోందని, అభివృద్ధి పనులలో జిల్లాలోనే ముందున్నామని మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు అన్నారు. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో తాగునీటి సమస్య అధిగమించేందుకు 40కుపైగా పవర్‌బోర్లు వేశామని, 8 వాటర్ ట్యాంకర్ల ద్వారా నిరంతరం తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, ప్రభుత్వ విప్ శంకర్‌పండా, బెల్లాల శ్రీనివాసరావు, బల్ల రేవతి, సింహాచలం, సంతోష్ పాల్గొన్నారు.

### భయం వీడితే విజయం ఖాయం



దాతల సాయంతో అట్టలు అందజేస్తున్న హెచ్ఎం

కాశీబుగ్గ: పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు భయం వీడి పరీక్ష రాస్తే అత్యధిక మార్కులు సాధించవచ్చని కాశీబుగ్గ హైస్కూల్ హెచ్ఎం చిన్నంనాయుడు అన్నారు. ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు కాశీబుగ్గకు చెందిన గోపాలకృష్ణ, గుంటి ఈశ్వరరావులు అట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎన్నికల సిబ్బందికి శిక్షణ

పలాస: ఎన్నికల కమిషన్ రూపొందించిన ఐటీ అంశాలపై శనివారం తహశీలాకదరు కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పలాస ఆర్డీవో డాక్టరు భరత్‌నాయక్ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్వీస్ ఓటర్ పోర్టల్, అఫిడవిట్ పోర్టల్, సాక్ష్యం యాప్, సి.విజల్ యాప్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

### జామి యాత్రకు ఏర్పాట్లు పూర్తి

ఇచ్ఛాపురం : జామి ఎల్లమ్మయాత్రకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఇచ్ఛాపురం పట్టణంలోని బెల్లుపడ రోడ్డులో ఎల్లమ్మ గుడి వద్ద జామి యాత్రకు సన్నాహాలు చేపట్టారు. సుమారు 10 వేలమంది భక్తులు వచ్చే అవకాశముందని కమిటీ సభ్యులు తెలిపారు.